"దాల్మియా-జైన్ వ్యాపార సంస్థలలో జరిగిన మోసాలను గురించి వివియక్ బోస్ కమిషన్ విచారణ నివేదిక అందిన తరువాత కూడా ప్రధాన మంత్రి నెహ్రూ భారత వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభించడం ఎంత మాత్రము సమ్మతము"అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ విషయమై తాను నోటీసు ఇచ్చిన పక్షంలో దృష్టికి తెచ్చే తీర్మానాన్ని ప్రశ్నోత్తరాల పరుయం తరువాత శ్రీ గుప్త అధ్యక్షుని విజ్ఞప్తికి తెచ్చారు.

తీర్మానపు నోటీసును ప్రధానమంత్రి అందజేశామని, ఆయన వద్దనుండి సమాధానం రాకపోవడంతో తెలియజేస్తామని సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయ సభ

విజయవాడ, మార్చి 18

ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ మెంటరీ పాఠశాలల ఉపాధ్యాయసంఘం కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ సంఘం కార్యాలయంలో జరిగింది తెనాలి, నందాల్యగుడివాడ, గుంటూరు నుండి మొలసలు ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రయివేటు ఉపాధ్యాయుల మహా సభను ఈ సంవత్సరం మే నెల మొదటి వారంలో విజయవాడలో జరపాలని నిర్ణయించుకున్నారు. ప్రమాణికి శ్రీ లక్ష్మణరావు ఖరభద్రరావు అధ్యక్షత వహించారు.

నెహ్రూవద్దకు బడా పెట్టుబడిదార్ల రాయబారం

న్యూఢిల్లీ, మార్చి 18

శ్రీ కె ఆర్. డి. తాతా నాయకత్వాన బడా పెట్టుబడుదారుల బలగము నేడు ప్రధానమంత్రి కలుసుకొని అధిక లాభాలపై పన్నులు మోయాలన్న నూతనానికి తమ వ్యతిరేకతను చెల్లడించారు కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలపై వారు తమ అభిప్రాయాలను ప్రధానమంత్రికి వివరించారు. అధిక లాభాలపై పన్నులు వేసే పద్ధతిని విరమించుకోమని కోరారు.

మూలాజాఆజాద్ అభివృద్ధికలను వేసి హిందీని జాతీయభాషగా చేసే కృషి జయప్రదం కాలేదని ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ గాడ్గిల్ అన్నారు.

భారతీయ చీరలకు అమెరికాలో గిరాకీ

న్యూఢిల్లీ, మార్చి 18

అమెరికాలో భారతీయ చీరలకు ఎక్కువగా గిరాకీ తగుపుతున్నదని రాజ్యసభలో శ్రీ జేకేసందన వారాయణ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ మనూభాయిపా తెలియ చేశారు. నీలుక్కర్ కాలం ఎక్కువకావడానికి కారణమని తెలియజేస్తూ వున్నాయి.

ప్రతిపక్ష నాయకులు లేకుండా ఎన్నికలు జరపడం అన్యాయం

ఉపఎన్నికలకు ముందు కమ్యూనిస్టులందరినీ విడుదల చేయాలని శ్రీమతి ఆరుట్లు కమలాదేవి, కె. ఎల్. నరసింహారావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 18

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఉపఎన్నికలు స్వేచ్ఛగానూ, న్యాయంగానూ జరగాలంటే శాసనసభా ప్రతిపక్షనాయకుల్ని, ఉపనాయకుల్ని, డిటెన్షన్‌లోవున్న యితర కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదల చేయడం అవసరమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ నేడు శాసన సభా ప్రతిపక్ష తాత్కాలిక నాయకురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవి, ఉపనాయకుడు శ్రీ కె ఎల్. నరసింహారావుగార్లు ఒక ప్రకటన చేశారు

వారి ప్రకటనలో యిలా వుంది :

"ఆంధ్ర ప్రదేశ్‌లో జిల్లా బోర్డులలో జనరలసీన కొందు ఉపఎన్నికలకు ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించింది. వివిధ రాజకీయ పార్టీలకు అన్ని సౌకర్యాలను కలిగించి ఈ ఎన్నికలు స్వేచ్ఛగానూ, న్యాయంగానూ ప్రభుత్వం నిర్వహించగలదని మేము ఆశించుచున్నాం.

ఇందుకు మొదటిచర్యగా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొనుటకు వీలుగా కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ విడుదల చేయవలసిందిగా ప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించవలదని మేము ఆశించుచున్నాం. ఈ సందర్భంలో ఒక విషయం అందరూ గుర్తించవలసి వుంటుంది. అదేమంటే, ప్రతిపక్షనాయకుడు, ప్రతిపక్ష ఉపనాయకుడు, ఇతర శాసనసభ్యులు, పార్టీలోని ముఖ్యులు జైలులో వుండగా మామూలీ నిర్వహించే ఎన్నికల ప్రచారానికి తీరనినష్టం వాటిల్లుతుంది.

ప్రజా స్వాతంత్ర్య రక్షణల్లో మౌలిక హక్కులను కాపాడటంలోనూ, జాతి సంక్షేమంలోనూ ప్రధాన ప్రతిపక్షం అతి ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసివుంది. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష వాణిని అణచి పెట్టి వుంచినా, లేక దానిపై అంక్షలు విధించినా అది ప్రాథమిక హక్కులను నిరాకరించడమే కాగలదు.

వీటన్నింటివలనా కాకుండా ఈ కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేసి, ఉపఎన్నికలకు ముందు స్వేచ్ఛా వాతావరణాన్ని సృష్టించవలసిందిగా ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాం."

నెలకు రు 3000 పైగా ఆదాయం కలవారు దేశంలో 11,724 మంది

వున్నట్లు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

ఆదాయపుపన్ను అందాసాలబట్టి ప్రయివేటు పరిశీలనలోను, ప్రభుత్వంలోను నెలకొటికి మూడువేల రూపాయలకు పైగా ఆదాయంగలవారు మన దేశంలో మొత్తం 11,724 మంది వున్నారని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్. భగత్ నేడు రాజ్యసభలో వెల్లడి చేశారు.

వ్యక్తిగత పరిశీలనల్లో నెలకు మూడు వేలకుమించిన ఆదాయం గలవారి సంఖ్య ఎంతో శ్రీ భగత్ చెప్పలేక పోయారు. ప్రభుత్వ, ప్రయివేటురంగాలవారివిభజన జరగలేదని ఆయన అన్నారు.

శ్రీ భగత్ చెప్పిన సమాధానం పరికాదని, వ్యక్తిగత రంగంలోని, ప్రభుత్వ రంగంలోని పూర్తి ఆదాయాలకు సంబంధించిన లెక్కలు కేంద్ర రెవిన్యూశాఖ లెక్కలవలన తేలుతుందని కమ్యూనిస్టు సభ్యులు మిశ్రా, తదితరులు అభ్యంతరం చెప్పారు.

పాక్ చేయు యుద్ధవిరమణ ఉల్లంఘనలు

గత ఆరునెల్లలో 186 సార్లు జరిగిందని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలతో అంతమయిన ఆరు నెలలలోను, జమ్మూ-కాశ్మీర్‌లోని యుద్ధనిరోధక రేఖను పాకిస్తాన్ 186 సార్లు ఉల్లంఘించిందని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ ఎ పి. జుకా ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు

తరువాత మాత్రం, ఈ పరిశీలను ప్రారంభించడంలోనే సమయం పాటి, వాటికి అవసరమయిన విమర్శర్తిని రాష్ట్రపతిభవన్ ప్రభుత్వం పరిశీలించి జరగా జేయగలుగుతుందని అన్నారు.

బాతుల అమ్మకంపై పన్ను

బాతులపై అమ్మకంపన్ను విధించబడుతుందని శ్రీ ఎ సర్వేశ్వరరావు (కాంగ్రెసు) సమాధానంగా ఆర్థిక మంత్రి తెలియజేశారు.

ఒక చెక్‌పోస్టువద్ద అమ్మకం పన్ను చెల్లించితే చాలుననీ, ప్రతిచోటా చెల్లించవలసిన అవసరం లేదని ఆయన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఆహారం నియంత్రణ వివిధ ప్రాంతాలకు తీసుకొనిపోయే కూరలపై అమ్మకం పన్ను వుండదని మంత్రి వివరించారు.

రష్యా-భారతదేశాలమధ్య వ్యాపార విస్తరణ

భారత ప్రభుత్వాధికారులతో సోవియట్ ప్రతినిధుల చర్చల ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 18

భారత-సోవియట్ యూనియన్‌ల మధ్య దీర్ఘకాల వ్యాపార విస్తరణ ఒడంబడికను గురించిన సంప్రదింపులు వేడిక్కడ ప్రారంభమయ్యాయి వి బి స్యాండార్యన్ నాయకత్వాన వచ్చిన సలుగురు సభ్యులు గల సోవియట్ వ్యాపార ప్రతినిధివర్గం, భారత అంతర్జాతీయ వాణిజ్యశాఖామంత్రి మనూభాయిపాను కలుసుకొని మాట్లాడారు పంభాషణల్లో అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు.

పోవియట్ ప్రతినిధివర్గం కేపు భారత ప్రభుత్వ పరిశీలన, వాణిజ్యమంత్రిత్వ శాఖలకుచెందిన అధికారులను కలుసుకొని చర్చలు జరుపుతారు.

భారతదేశానికి అందచేసిన యంత్రాలలో ఎక్కువ భాగాన్ని వస్తు రూపేణా తిరిగి చెల్లించే పద్ధతికి సోవియట్ యూనియన్ ఇంతకుముందే అంగీకరించింది. ఈ యంత్రాలలో కొన్నింటిని చెల్లించవలసిన కాయిదాలు వచ్చే సంవత్సరంతో ప్రారంభమవుతాయి అందువలన వచ్చే సంవత్సరం నుండి సోవియట్ యూనియన్‌కు ముడిశీనంది ఎగుమతులు ఎక్కువయ్యే అవకాశాలు వున్నాయి.

అయితే, ఒక ఫ్యాక్టరీని స్థాపించుతామంటూ ఒక దరఖాస్తు పెట్టుకున్నారని, దీనితోపాటు వచ్చిన మరొక విజ్ఞప్తి దరఖాస్తులను భారత ప్రభుత్వమునకు పిసారసు చేస్తూ పంపడం జరిగింది ఈ దరఖాస్తులలో రెండింటికి మాత్రం కింగా ఇండస్ట్రీస్, డెరల్ మొటు కార్పొరేషన్‌కు లెసెన్సులు ఇవ్వాలని ఆయనఅంగీకరించాలనీ వెలిబుచ్చినట్లు ఆయన తెలియ చేశారు.

కొన్నాళ్లు ముందుప్రభుత్వ ప్రాంతాలలో నుంచి ముడి ఇనుము లభిస్తుందని ఒక సభ్యుడు చెప్పినదానితో ఆయనఅంగీకరించాడు. అటువంటి వెలికితీతకు వ్యక్తుల కన్నిటికి ప్రభుత్వం పర్మిటు యిస్తుంది ప్రభుత్వమే ఆపనికిపూనుకోవలసిన అవసరం లేదు.

ఇప్పుడు విజయవాడలో వున్న ఆంధ్ర సిమెంటు వారు సిమెంటు ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి ముడి ఇనుము ఉత్పత్తికి మార్గం కొంటామని అన్నట్లు ఆయన చెప్పడం ఒక ఫ్యాక్టరీని స్థాపించేటందుకు దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు.

విన్నవెంటనే సహకారం లేకుండా ఈ సమస్యలో పరిశీలన అధికారానికి ధీటు వ్యవధి వున్నదా అన్న ప్రశ్నకు వస్తువులపై వ్యాపారంకూడా ప్రారంభం కాగా యిక్కడ అమ్మకానికి ముఖ్యమంత్రి నిరాకరించారు. అయితే అటు అవుతుందని ఆశించబడుతున్నది.

వరంగల్లుప్రాంతంలో ఇనుము ఫ్యాక్టరీ అవకాశాలు

హైదరాబాద్, మార్చి 18

వరంగల్లుజిల్లాలో ఒక ముడి ఇనుము ఫ్యాక్టరీని స్థాపించే ప్రతిపాదనలు వీమీ లేవని నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియ జేశారు.

అయితే, ఒక ఫ్యాక్టరీని స్థాపించుతామంటూ ఒక దరఖాస్తు పెట్టుకున్నారని, దీనితోపాటు వచ్చిన మరొక విజ్ఞప్తిని దరఖాస్తులను భారత ప్రభుత్వమునకు పిసారసు చేస్తూ పంపడం జరిగిందని ఈ దరఖాస్తులలో రెండింటికి మాత్రం కింగా ఇండస్ట్రీస్, డెరల్ మొటు కార్పొరేషన్‌కు లెసెన్సులు ఇవ్వాలని ఆయనఅంగీకరించాలనీ వెలిబుచ్చినట్లు ఆయన తెలియ చేశారు.

శ్రీ తిమ్మారెడ్డికిఇచ్చే గౌరవ వేతనం

భూదీ బోర్డు అధ్యక్షులుగా మాజీ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డికి, నెల ఒకటికి రు 750 గౌరవ వేతనం ఇవ్వబడుతున్నదని, మరో రు 200 లు ప్రయాణపు ఖర్చులు ఇవ్వబడతాయని పరిశీలన మంత్రి కాసనసభలో శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిచ్చారు శ్రీ తిమ్మారెడ్డి ప్రభుత్వ కారులను ఉపయోగించుకుంటున్నారు కాని, వాటికయ్యే పెట్రోలు ఖర్చును ఆయనే భరిస్తారు

ఈ ఉద్యోగానికి ఎటువంటి అర్హతలు అవసరం లేవని మంత్రి చెల్లడి చేశారు. (వి. వి.)

కృష్ణా డెల్టాలో దాళ్వాకు నీటి ఎద్దడి

తుంగభద్ర నుండి నీళ్ళివ్వడంలో జాప్యం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 18

తుంగభద్ర ఆయకట్టునుండి పశాలంలో నీరు క్రిందికి వదలవలసిన కృష్ణాడెల్టాలోని ఏలూరు కాల్వ క్రిందవున్న సుమారు 5,300 ఎకరాల దాళ్వాపాగు భూములు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది గొట్టకట్ట కూడ మంచిగా తోకపోవటంతో రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు.

వైశాఖ చెప్పకపోయినా, తుంగభద్ర నుండి పశాలంలో నీరు వదలక పోవటానికి నడేజలాల వివాదమే కారణమని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

లాంఛనాలను పాటించే నిమిత్తంలో లోగడఅంటే ఎక్కువ పటువల మాపటమే ఇందుకు కారణమంటున్నారు

కృష్ణా బ్యారేజీపై దాళ్వాపాగుకు నీరు నిల్వ చేయాలని, అందుకు తుంగభద్ర నుండి నీరు వదలాలనీ, గ్రేటి సంవత్సరం మార్చిగానే, ఈ సంవత్సరంకూడ జనవరి చివరివారంలో ఆంధ్ర ఇరిగేషన్ సైనరులు ఇరిగేషన్లతో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించారని, ఫిబ్రవరి 20 వ తేదీన ఉభయ రాష్ట్రాల ఛీఫ్ ఇంజనీర్ల సమావేశాన్ని తుంగభద్రనుండి, కృష్ణాబ్యారేజీకి కావల్సిన నీరు వదలటానికి అంగీకరించారనీ తెలుస్తోంది. దీనిని పురస్కరించుకొని కృష్ణాపరివాహ ప్రాంతంలో ఇరిగేషన్ సలహాదారుడు ఖ్లబ్రవరి 28 వ తేదీన, కృష్ణానీరు వదలవలసినదిగా టెలిగ్రాం యిచ్చారు. కాని అంధ్ర రాష్ట్రం అడ్డంపెట్టుకొని, ఇరి తుంగభద్ర బోర్డు నిర్ణయించవలసిన విషయమంటూ కాలయాపనచేసి, మార్చి 7వ తేదీకి జరిగిన తుంగభద్ర బోర్డు సమావేశంలో కృష్ణకు కావాల్సిన నీరు యివ్వటానికి అంగీకరించారు. అంధ్రరాష్ట్రానికి రూ కోటి అయిన తరువాత యీ నెల 11 వ తేదీ నుండి తుంగభద్ర నీరు వదలటం ప్రారంభించారు తుంగభద్ర ఆనకట్టనుండి కృష్ణా బ్యారేజీవద్దకు నీరు రావాలంటే సుమారు 13, 18 రోజులు పడుతుంది

అందువలన ఈనెల 28 వ తేదీకిగాని కృష్ణకాల్వలకు పూర్తిగా నీరు వదలటం సాధ్యంకాదని పి. డబ్ల్యు. డి. అధికార్లు చెబుతున్నారు.

ఈరోజు ఉదయం కృష్ణా బ్యారేజీవద్ద 4 2 అడుగుల నీరుమాత్రం ఉంది. కృష్ణా తూర్పు డివిజన్‌లోని కాల్వలలోకి ఏలూరుకాల్వ మెరక అందువలన కనీసం ఆనకట్టపై అయ అడుగుల నీరు ఉంటే తప్ప, ఏలూరు కాల్వకు పూర్తిగా నీరు సరఫరా కాదు

తుంగభద్రనుండి రావలసిన సుమారు నాలుగువేల ఘనపుటడుగుల నీరు విడుదల తున్నది

కృష్ణాడెల్టాకు దాళ్వా సీజనులో 18,14 శతకోటి ఘనపుటడుగుల నీరు కావాల్సివుంది తుంగభద్రనుండి ఈనీరు యిప్పున్నంతమేరకు ఏటా మన ప్రభుత్వం సుమారు రెండున్నర లక్షల రూపాయలు చెల్లిస్తోంది.

ఎక్కువ ఆదాయం పన్ను చెల్లించేవారు

న్యూఢిల్లీ, మార్చి 18

1960-61లో ఆదాయపు పన్ను చెల్లింపులో వ్యక్తిగా అంధ్రరాష్ట్రం ఎక్కువ చెల్లించిన మొత్తం రు 28 లక్షలని, కంపెనీగా అందరిని మించి చెల్లించిన మొత్తం రు 278 9 లక్షలని ఆర్థికమంత్రి శ్రీమతి నీలం రాజశివరామ్మ లోక్‌సభలో డా. సీతా పరమాంద ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

జగ్గయ్యపేటలో సంపూర్ణ హర్తాళ్

జగ్గయ్యపేట, మార్చి 16

బంగారు కంట్రోలు దట్టానికి అసమ్మతిగా జగ్గయ్యపేట కాండ్-బంగారు వర్తకులు మార్చి 14, 15, 16 తేదీలలో మూసి రోజులు మూసివేశారు స్వర్ణ కాలుకూడ వెండిపనులు మానివేశాయి. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ మంత్రి విచ్చేసినప్పుడు స్వర్ణకారులు ఊరేగింపుతో రాయబారము వెళ్ళారు

యిప్పున్నంతమేరకు ఏటా మన ప్రభుత్వం సుమారు రెండున్నర లక్షల రూపాయలు చెల్లిస్తోంది.

ఇరాక్ కొత్త ప్రభుత్వం గుర్తింపు

తొగు జరగలేదని నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 18

ఇరాక్‌లో కొత్త ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించడంలో తొందరపాటు జరగలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో శ్రీ విఘ్నతిమిశ్రాతో జవాబు చెప్పారు

తమ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందిగా విజ్ఞప్తి రాగానే, భారతప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలించి ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని గుర్తించవచ్చని ఆయన చెప్పారు

బర్మా వెళ్ళడానికి గోల్వాల్కర్‌కు పాసుపోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 18

ఆర్. యస్. యస్. నాయకుడు శ్రీ యం. యస్. గోల్వాల్కర్ కు బర్మా వెళ్ళడానికి ప్రభుత్వం పాసుపోర్టు నిరాకరించింది.

డిప్యూటీ విదేశాంగమంత్రి శ్రీ దినేష్ సింగ్ ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో శ్రీ ఎ వి కాజ్‌పాయి ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విషయాన్ని వెల్లడి చేశారు. ప్రభుత్వం పాసు పోర్టు నిరాకరించడానికల కారణాలను ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఆయన బహిరంగపర్చలేదు.

ఆవడిలో టాంకుల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 18

ఆవడిలో (మద్రాసు) టాంకుల ఉత్పత్తిని త్వరితం చేసేటందుకు సహాయపడే ఒప్పందంతో ప్రభుత్వం కొన్ని చర్యలను గురించి పరిశీలిస్తోందని రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ ఫ్యాక్టరీలో పరికరాలు గత సంవత్సరాంతానికి తయారవుతాయని, రెండో కోట్ల భరీదుచేసే మంత్రాలయ నిర్మాణం ప్రారంభమైందని, ఇది 1963 ఆగస్టు 18 నాటి వరకు పూర్తవుతుందని ఆయన చెప్పారు.

కర్నూలులో సంపూర్ణ హర్తాళ్

కర్నూలు, మార్చి 17

బంగారు కంట్రోలు నిబంధనలకు అసమ్మతిగా కర్నూలులో నిన్న హర్తాళ్ జరిగింది. పువ్వులు అంగళ్లు, కిరాణాలు దుకాణాలు మాత్రమే గాక చిన్న చిన్న ఇతర అంగళ్ళు కూడా మూసివేయబడ్డాయి. భారత స్వాతంత్ర్య సమరచరిత్రలో, భద్రతకోసం భంగకరంగా భారతపార్లమెంటు సభ్యులు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఒక అంగీకారానికి రాలేక పోయారు

అభిప్రాయభేదాలను పరిష్కరించుకోవడానికి తాము జరిపిన ప్రయత్నాలు విఫలమైనాయనీ, అందుకే ఆంగీకారమైన ఒక పరిష్కారాన్ని సూచిస్తూ తాము ప్రధానికి టెలిగ్రాములు పంపినట్లు వారు తెలియజేశారు.

ఇంకా యిప్పుడు ఇరిగేషన్, విద్యుత్ శాఖామంత్రి గుల్జారీలాల్ నందా సిమ్లాలో దృష్ట్యా సమస్యను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కూడా తెలుసుకొని, తిరిగి వస్తానని ప్రకటించినట్లును తెలుస్తోంది.

గుల్జారీలాల్ నందా నివేశిక, దానిపై ప్రభుత్వ నిర్ణయమూ త్వరలో కేంద్ర మంత్రివర్గ సభలో సమర్పించబడతాయి.

నిరసన పత్రం

(1 వ పేజీ తరువాయి)

పాకిస్తాన్ ప్రభుత్వం ఏకపక్షంగా ఉల్లంఘించింది ఈ ఒడంబడికను బట్టి పూర్వపక్షంగానూ, భారత పార్వతీమాన్ కాలాలకు 1948 జనవరి 17 నాటి భద్రతామండలి తీర్మానాన్ని పూర్తిగా అతిక్రమించడమే అవుతుందని విమర్శం కాగా తెలిసే, పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విధంగా చేసిందనేది ఈ కింది ఉదాహరణలనుబట్టి స్పష్టం కాగలదు

బారామతిలోని పాక్ కాశ్మీర ప్రతినిధి 1959 డిసెంబరు నుండవ తేదీని భద్రతామండలి అధ్యక్షునికి ఒక తేపు కాగితం. లడక్‌పై సైనిక దురాక్రమణనూ, ఆ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటలో భారత్‌ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆ తేపు లో ఫిర్యాదు చేసిన తరువాత ఆ తేపులో ఇలా అన్నాడు: "మన్మూ - కాశ్మీర ప్రాంతాన్ని గురించి భారత - సైనిక ప్రభుత్వాలు చేసుకొన్న ఒప్పందాలను కూడా పాకిస్తాన్

రేడియో

గురువారం, మార్చి 21

శక 1884, ఫాల్గుణ 30

విజయవాడ

857.1 మీ (340 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-45 భక్తి రంజని, 6-55 నూతన్నాన్వాలి, 7-00 తె. వా; 7-15 వేటి విశేషం, 7-20 నవరంగినీ, 7-30 తె ఎస్. కల్యాణ రామం, 8-00 ఆం. వా, 8-15 దేశభక్తి గేయాలు; 8-30 వేణువు, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 పిల్లలకు (ఉర్దూ), 1-30 లలిత సంగీత్, 1-40 హిం వా, 1-50 తె. వా; 2-00 సై వి. వరె, 2-10 ఉ. వా; 2-20 సై వి. వరె, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 (హిం వా; 6-20 సహేల్ పహల్ (ఉర్దూ) 7-00 తె. వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సై వి. వరె, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఆంగ్లమున, 8-40 వివాహసంగీతం, 8-45 భజన్, 8-55 (పస్తుతాంశం, 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10-30 ఆం. వా, 10-35 సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం. 6-30 సుప్రభాత్, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా; 7-15 (పస్తుతాంశం, 7-20 హిందూస్థానీ సంగీతశిక్షణ, 7-30 లలితసంగీతం, 7-45 సుబర్ణసంగీతం, 8-00 ఆం. వా; 8-15 వి వరె, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 పిల్లలకు (ఉర్దూ), 1-30 లలిత సంగీత్, 1-40 హిం వా, 1-50 తె. వా; 2-00 సై వి. వరె, 2-10 ఉ. వా; 2-20 సై వి. వరె, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 (హిం వా; 6-20 సహేల్ పహల్ (ఉర్దూ) 7-00 తె. వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సై వి. వరె, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఆంగ్లమున, 8-40 వివాహసంగీత్, 8-45 భజన్, 8-55 (పస్తుతాంశం, 9-00 ఆం. వా, 9-15 ఉ వా, 9-30 కథక (నాటిక, తెలుగు), 10-30 ఆం. వా, 10-35 సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలోసై)

ఉదయం: 6-30 సై. ఎ. వరె, 7-45 (పసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 సై. ఎ. వరె, 9-0, సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 సై ఎ వరె, 1-00 టి. ఎల్. (పసూనాంబ, 1-30 సై. ఎ వరె, 2-00 టి ఎల్. (పసూనాంబ, 2-30 సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై.)

సాయంత్రం: 6-0 సై. ఎ. వరె, 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 జయసుతున్న సంగీతనలలు, 7-45 సై. ఎ వరె, 9-15 ఆంగ్లమున, 9-30 సై. ఎ. వరె, 10-35 సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై.)

60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళగానం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంగీతమంచి, 7-30 వెయిది కుర్పు గళీ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 సమాప్తి.

41.90 మీ (7160 లో సై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 సమాప్తి.

1-00 కదంబం, 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2-00 సుధురగీతం, 2-10 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య పంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 (పాంతీయ వెయిదిగళ్; 6-20 వాతావరణ సూచన, స్థానిక (ప్రకటనలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 టి ముక్కిడి, 7-00 తె. వా; 7-15 పాస్తూర్ ఎ జి. సుబ్రహ్మణ్యం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 (శోతలు కోరిన పాటలు, 8-55 ఆంగ్లమున, 9-00 ఆం వా, 9-15 ఆంగ్లమున; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం (తెలుగు); 10-30 ఆం. వా; 10-35 సమాప్తి.

మూ|| 16 వ తేదీ రాత్రి ఆస్పాంలోని శేఖ్‌పూర్ వద్ద భూమి కొద్దిగా కంపించింది. ఆస్తినిగాని, (పాణానికి గాని ఎట్టిబెబ్బయూ సంభవించలేదు.

తెండరు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా ఇంటూరు గ్రామపంచాయితీ దేవరియాలో తూర్పుచెరువు రిటెట్ మెంటు మరియు హానికలను చెరువుగా చిల్డ్రిక్ పాయ్కుల ఎట్టిమేటు వరుసగా రు. 6200-00, 2100-00 చదరపు పనులకు సీల్డు టెండర్లు ది 27 8-1968 వ తేదీ సాయంత్రము 3 గంటలకు పంచాయితీ ఆఫీసునందు తీసుకొనబడి తిరిగి అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండరుదార్ల సమక్షములో యీ క్రింది సంతకము చేసినవారిచే తెరువబడును. 100 రూపాయలకు 5 రూపాయలచొప్పున ధరావత్తు చెల్లించవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

1. తూర్పుచెరువు రిటెట్ మెంటు: రు. 6200-00
2. చిల్డ్రిక్ ఫార్మ్: రు. 2700-00

మొత్తం రు. 8900-00

ధరావత్తుసొమ్ము: రు. 89 × 5 = 445-00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఇంటూరు పంచాయితీ. తి. 16-8-68

ఆంధ్రప్రదేశ్ (పభుత్వము అప్పరుగోదావరి డివిజను భద్రాచలము

కలపవేలంనోటీసు నం.2

అప్పరుగోదావరి డివిజను కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమహేంద్రవరం (రూరల్) ధరశోక్షరం కలపడిపోలోను, కోటిలింగాల కలప డిపోలోను నిల్వవుంచబడిన సుమారు 80,000 ఘ॥ అ॥ శేకు మాపుజాతి కలప లాట్లవారీగా 28-8-68 తేదీ ఉదయం 10 గంటలకు అప్పరుగోదావరిజిల్లాఫారెస్టు ఆఫీసయవారిచేగాని, వారిచే అనుమతి పొందిన మరియొకరిచేగాని వేలంచేయబడును.

2 వేలంలో పాడవలచిన కాయి పాటకుపూర్వమే ఆటం 1/8 రు. 500/- చొ॥ న ధరావత్తు కట్టవలయును. హెచ్చుపాటదాయిదు ఆ వేలం లో సాయంత్రము పాట ముగింపులోగా మొత్తములో 1/10 వంతు సొమ్ము చెల్లించవలయును ఇతరమరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసు, భద్రాచలంలో గాని, అసిస్టెంటు కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్ట్సు, సామిల్లు, రాజమండ్రిలో గాని, పర్యాయ కలప డిపో రేంజి ఆఫీసు, రాజమండ్రిలోగాని తెలిసికొనవచ్చును.

(సం) టి ని కేశవరావు
జిల్లా ఫారెస్టు ఆఫీసరు
గోదావరి అప్పరుడివిజను, భద్రాచలము.

తెండరు నోటీసు నెం: 11/62-63

(పాజెక్టు డిపార్టుమెంటు - ఆంధ్రప్రదేశ్,

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు జాగార్లమూడి సాగర్ కాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీయరు వారికే (హిల్ కాలనీ, విజయపురి వార్తు,) వారి ఆఫీసునండు 11-4-68 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును.

పని నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ రూ.	కాల పరిమితి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ Ch. 28458 నుండి 23708 (శేశ మైల్ 4/4) వరకు స్లోపులు 'టఫ్' చేసి "లైనింగు" చేయుట.	8,000/-	18 మాసములు
2.	నాగార్జునసాగర్ కుడికాలువ మైల్ 0/7+1740 వద్ద సూపర్ పాస్టేజి నిర్మించుట.	4,600/-	18 మాసములు

2. చేసిన పని విలువనుండి 7½% సెక్యూరిటీ డిపాజిట్ గా బిల్లుల నుండి కట్టుకొనబడును.

3. ఒక్కొక్క పనికిగాను టెండరు ఫారములు ఖరీదు సేల్సుటాక్సుతో సహా రు. 12-24 (ఎన్నెండు రూపాయల ఇరువదినాలుగు నయా పైసలు మా తం)

4. టెండరు ఫారములు దరఖాస్తు 8-4-68 తేదీ లోపుగా పంపవలయును

5. టెండరు ఫారములు 4-4-68 తేదీ తరువాత యివ్వబడును.

6. కంట్రాక్టు ఫారం - లంప్ సమ్.

7. టెండరు ఫారములు ఖరీదు చే ఆండ్ ఎ॥ంట్సు ఆఫీసర్, విజయపురి - కాలనీ వేశ ఇండియా, తేశ హైదరాబాద్ స్టేట్ బ్యాంకిల (బాంచిలో చెల్లించి రుదు డ్రాఫ్ట టెండరు ఫారముల దరఖాస్తుతో పంపవలెను

(సం.) యన్. వి. చలపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు.

రష్యానుండి మరికొన్ని విమానాల కొనుగోలు

రాజ్యసభలో శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

రష్యానుండి మరికొన్ని రవాణా విమానాలను కొనుగోలు చేస్తున్నామని రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి చవాన్ అన్నాడు వాటిలో కొన్ని విమానాలు అప్పుడే వచ్చాయి. మిగిలినవి త్వరలో రానున్నాయి.

శ్రీ కృష్ణ చంద్రకు ఇచ్చిన సమాధానంలో ఇంతకుముందిచ్చిన వివరాలు చెప్పడం (పజాక్షేమం దృష్ట్యా మంచిది కాదని ఆయన అన్నాడు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మార్చి 19

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ వేసు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్) 10 కిలోగ్రాములు, శేక 220½, కొనులు

ధాన్యం

నంబర్లు	విజయవాడ	రు. 86-00
,,	కాకినాడ	85-52
అక్కుర్లు	విజయవాడ	82-66
,,	తాడేపల్లిగూడెం	80-92
,,	కాకినాడ	82-89
,,	ఆముదాలవలస	81-66
పన్నాలు	కృష్ణ కాటుకలు	
,,	తాడేపల్లిగూడెం	88-55
పన్నాలు	ఆముదాలవలస	82-00
మొలకొలుకులు	పెల్లూరు	85-80

మిల్లు బియ్యం

నంబర్లు	విజయవాడ	రు. 56-00
పన్నాలు	ఆముదాలవలస	52-84
అక్కుర్లు	విజయవాడ	50-00
,,	తాడేపల్లిగూడెం	48-65
,,	కాకినాడ	48-55
,,	ఆముదాలవలస	50-56
పన్నక్కర్లు	కాటుకలు	
,,	తాడేపల్లిగూడెం	54-03
నంబర్లు	కాకినాడ	69-66
,,	చిత్తూరు	61-91
మొలకొలుకులు	పెల్లూరు	51-00

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 59-00
,,	నంద్యాల	55-62
,,	ఆదోని	56-00
,,	విజయనగరం	58-49
పప్పు	విజయవాడ	88-00
,,	నంద్యాల	71-25
,,	ఆదోని	75-54
,,	విజయనగరం	80-00
నూనె	విజయవాడ	154-00
,,	నంద్యాల	141-00
,,	ఆదోని	157-70
,,	విజయనగరం	156-56

అపరాలు

కందులు	విజయవాడ	రు. 42-00
,,	గుంటూరు	48-00
,,	ఆముదాలవలస	44-09
మినుములు	విజయవాడ	56-00
,,	గుంటూరు	58-00
,,	ఆముదాలవలస	49-45
పెసలు	విజయవాడ	40-00
,,	గుంటూరు పచ్చవి	41-00
,,	ఆముదాలవలస	48-01
శనగలు	విజయవాడ	45-50

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	88-00
నంద్యాల:	పచ్చవి	84-00

బెల్లం

మెండటిరకం,	అనకాపల్లి	రు. 54-70
మూడవరకం,	అనకాపల్లి	48-80
మొదటిరకం,	చిత్తూరు	68-68
మూడవరకం	,,	58-01

జీడిపప్పు

పేటపాకాం:

అమెరికన్ రకం	రు.	463-64
,, దేశవాళి		418-18
,, బద్దలు		868-64
,, ముక్కలు		295-45

మిర్చి

దేశవాళి	గుంటూరు	రు. 215-00
జి. కండవరకం	గుంటూరు	195-00
ఎర్ర జి. రకం	,,	200-00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	480-00	490-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి
విజయవాడ:	రు 200-00	240-00
పాలకొల్లు:	180-00	230-00
రాజమండ్రి:	140-00	215-00

వనపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 106-00
	కాన్సాను	160-00
కడపలో:	కొమ్ములు	రు 119-25
	దుంపలు	84-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	64-80
	రెండవరకం	56-26
	మూడవరకం	50-98
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	56-00
	మూడవరకం	49-38



బంగారు కంట్రోల్ నిబంధనలకు నిరసనగా ఇటీవల భీవవరంలో జరిగిన స్వర్ణకారుల ప్రదర్శన

కేంద్ర గృహనిర్మాణ పథకాల వైఫల్యం

రాష్ట్రాల అశ్రద్ధే కారణమని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19

రెండవ (పణాళికా కాలంలోను, మూడవ (పణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను, కేంద్రం తలపెట్టిన గృహనిర్మాణ పథకాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఈ పథకాలలో చాలా భాగం రెండవ (పణాళిక (ప్రారంభంలోనే తయారయ్యాయి. కాని, రాష్ట్ర (ప్రభుత్వాలు అందుకు అవసరమయిన సమగ్ర పథకాలు తయారు చేయటంలో విపరీత జాప్యం చేసినందువల్ల ఈ పథకాలు యింత వరకు అమలుజరగకుండా పడివున్నాయి.

కార్మికులకు, పేదలకు తలపెట్టిన గృహనిర్మాణ పథకాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

తోట కార్మికులకు గృహనిర్మాణ పథకాలు పూర్తిగా విఫలమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం, మున్సిపాలిటీలూ, కాంపౌండ్ తదితర (పాంతీయ పరిపాలనాసంస్థలూ ఉమ్మడిగా, (గాంటుగాను ఆర్థిక సహకారం ఇవ్వడానికి అవకాశంవుంది. ఈ స్కీము అమలులోకి వచ్చిన తరువాత 24 75 కోట్ల ఖర్చుతో 495 పథకాలకు 1962 లో అనుమతి లభించింది. కాని ఇప్పటికి ఈ పథకంక్రింద ఖర్చు 12 49 కోట్లు మేరకే జరిగింది.

స్వల్పాదాయవర్గాలకు గృహనిర్మాణం

పంచవర్షానికి 6,000 రూపాయలకంటె తక్కువ ఆదాయం వచ్చే వారికి గృహనిర్మాణానికి అవసరమయిన అప్పులు మంజూరు చేయడానికి 1954 లో ఒక పథకాన్ని తయారు చేసాము. ఈ పథకం అమలులోపరచడానికి మూడవ (పణాళికలో 85.20 కోట్లు కేటాయించాము. 1961-62 సంవత్సరంలో ఈ మొత్తంలో 5.89 కోట్లు మేరకు ఖర్చు అయ్యింది. 1962-63 సంవత్సరానికి కేటాయించిన 5 75 కోట్లను పూర్తిగా సద్వినియోగం చేయలేదు. 1963-64 లో 8 7 కోట్లఖర్చుకే అవకాశం కల్పించాయి ఈ పరిస్థితి ఇలా వుండగా అప్పులు మంజూరు అయిన 1,06,000 గృహాలలో 1962 సెప్టెంబరు నాటికి 75,000 గృహాల నిర్మాణమే పూర్తయింది.

గ్రామీణ గృహనిర్మాణం

రాష్ట్ర (ప్రభుత్వాల అసమర్థత, అశ్రద్ధవల్ల 1957 లో (ప్రవేశపెట్టిన గ్రామీణ గృహనిర్మాణ పథకాలు పూర్తిగా విఫలమయినాయి. వివిధ గ్రామీణ పథకాలక్రింద 87,400 గృహాల నిర్మాణానికి కేటాయించిన రు 450 లక్షల రూపాయలలో, రాష్ట్ర (ప్రభుత్వాలు 860 లక్షల ఖర్చుతో 12,800 ఇండ్లకే నిర్మించి వదిలాయి. మూడవ (పణాళికలో ఈ పథకానికి కేటాయించిన మొత్తం 12-70 కోట్లు. కాని ఈ రెండు సంవత్సరాలనుండి 2 2 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది.

1956 లో మధ్యతరగతి గృహనిర్మాణ పథకం క్రింద కేటాయించిన అప్పులను ఢిల్లీ, త్రిపుర, పాండుచ్చేరిలు మాత్రం సరిగా ఉపయోగించుకోగల్గాయి.

పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలు మాత్రం పరిగా అమలు జరిగాయి

(వి. పి. ఎ.)

ప్రభుత్వానికి లెక్కచెప్పిన బంగారం

6,28,437 గ్రాములని శ్రీ మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

భారత రక్షణచట్టం నిబంధనలక్రింద గత ఫిబ్రవరి 2 వాటికి (పభుత్వానికి తెలియజేసిన నగదు కాని, బంగారం మొత్తం 6లక్షల 28 వేల 437 గ్రాములని కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తకు సమాధానంగా చెప్పారు.

వైద్యులకు బంగారం పర్మిట్లు

మార్చి 1 నుండి 1968 మే 31 వ తారీఖువరకూ, కొన్ని నియమాలకు లోబడి పారిశ్రామిక ఉద్యోగులకు నిమిత్తం బంగారం కొనడానికి పర్మిట్లు ఇవ్వడానికి కేంద్ర ఎక్సైజు కస్టమ్సు డెంట్లకు అధికారమిచ్చినట్లుగా మొరార్జీ దేశాయి శ్రీ ఎ డి. మణి (పశ్నకు సమాధానమిచ్చా. దంత వైద్యులకూ, ఆనుకేంద్ర, యూనాని వైద్యులకూ, కశ్మ్ర పరికరాల ఉత్పత్తిదార్లకూ, (దవ బంగారం తయారుచేయడానికీ, ఫౌంటెన్ పెన్ పాలిషర్లకూ, బంగారం ప్లేటింగు చేసేవారలకూ మాత్రమే పర్మిట్లు ఇవ్వాలన్న నూదనలు ఆనియమంతో చేర్చాయని ఆయన చెప్పాడు. గత సంవత్సరంలో అదేకాలంలో ఎంత బంగారం వాడినో అంతవుచ్చు చేస్తే, ఆ బంగారంలో పరిమాణాన్ని పర్మిట్లు యిస్తాము. అయితే ఆ మొత్తం రంకంల (గాము బంగారానికి మించరాదు. మే 31 తరువాత, పర్మిట్లు ఇచ్చే సమస్య ఇంకా ఆలోచనలో వున్నదని ఆయన చెప్పాడు.

బంగారం బాండ్లను కొన్నప్పుడు, ఆ బంగారం తన కేంద్రకుడి నుండి వచ్చిందో కొనుగోలు చాయి చెప్పనక్కర్లేదని (పభుత్వం యిచ్చిన హామీ, బంగారం నిబంధనలక్రింద బంగారం కొన్ని చెప్పలసిన దానికి వర్తించదని శ్రీ మొరార్జీ దేశాయి రాజ్యసభలో ఒక (ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

కొన్ని పరిమితుల్లో నగల ఎగుమతులు ఆనుమతించామని ఆయన చెప్పాడు. నగల ఖరీదు ఎక్కువకాకపోవు, వర్తకులు వాటిని 14 వన్నె నగలగా మార్చి కోవచ్చు 14 వన్నెకుమించిన నగలను, తిరిగి వర్తకులు విదువలకు సహాయపడడానికి ఇంకా ఏవైనా ఐర్య అవసరమేమో పరిశీలిస్తున్నారని చెప్పారు. కాని అమ్మకం కాకుండా మిగిలిపోయిన వస్తువుల విలువ అంత ఎక్కువ కాదన్నాడు.

(6వ కాలం తెలుగు)

స్టాన్ విమాన ఫ్యాక్టరీకి వప్పగించ మన్నాడు.

భారత వైమానికదళాన్ని బలవత్తరం చేసే వివిధ చర్యలను గురించి (పభుత్వం బాగా ఆలోచిస్తోందని భారత రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ లోక్ సభలో శ్రీ సౌద్ వి. కామత్ కు జవాబుచెప్పాడు.

రాష్ట్రాభివృద్ధికి మూలం

(1 వ పేజీ తరువాయి)

వుంది ఒకవైపు ఆంధ్రప్రజలు పారిశ్రామికంగా వెనకబడివున్నదనే విమర్శను ఎంగీకరిస్తూ, మరోవైపు పరిశ్రమలకు సంబంధించిన పద్దులో కోత కోశారు. అంచేత రాష్ట్రాన్ని అతి శీఘ్రంగా పారిశ్రామికం చేయాలని (పభుత్వంపై కొరిక లన్నీ కూడా, (పభుత్వం డబ్బు కేటాయింపు విషయంలో పరిశ్రమలకు మూపిన (పాధాన్యతకుబట్టిన ట్టిదేనని రుజువయ్యింది. మొదటి రెండు (పణాళికలలోను రాష్ట్రంలో కేంద్రం సహాయంతో ఎలాంటి భారీపరిశ్రమలూ ఏర్పాటు చేయబడలేదు. మూడో (పణాళికలో కేవలం రెండు భారీ పరిశ్రమలు మాత్రమే రాష్ట్రంలో ఏర్పాటు చేయబడుతున్నాయి.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేసే విషయంలో కేంద్ర (పభుత్వం సుతరామూ సుముఖంగా లేదు. ఈ విషయంలో రాష్ట్ర (పభుత్వం కూడా తన వంతు బాధ్యతను సరిగా నిర్వహించుకోజాలదు. ఇప్పటున్న పరిశ్రమలను అభివృద్ధి చేసేవిషయంలోగాని, లేదా విస్తరింపజేసే విషయంలోగాని రాష్ట్రప్రభుత్వం తగినంత చొరవ, ఉత్సాహం చూపలేదు. ఉదాహరణకు సింగరేణి బొగ్గుగనుల విషయమే తీసుకోండి. ఇది రాష్ట్రంలో భాగా నడపబడుతున్న పరిశ్రమలలో ఒకటి. ఏటా నిలకడగా లాభాలు సంపాదించిపెడుతోంది అయినా దీని విస్తరణకోసం (పభుత్వం సర్వంగా కృషిచేసినట్లు కనబడదు. రెండవ (పణాళికలో 80 లక్షల టన్నులు, మూడో (పణాళికలో 90 లక్షల టన్నుల కన్న కాకం వున్నా 60 లక్షలటన్నుల బొగ్గు ఉత్పత్తికే సంతృప్తిపడుతోంది"

కొత్తగూడెంలో కార్బన్ కేనన్ ఫ్యాక్టరీని (పయోగ వ్యక్తులం ఏర్పాటు చేయడానికి లైసెన్సు ఇవ్వడంకు ఆయన విమర్శించారు. దీన్నిబట్టి (పభుత్వం (కేంద్ర (పయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా రాష్ట్రాలకు ప్రాధాన్యతనిస్తున్నట్టున్నదని ఆయన అన్నాడు.

ఆలాగే కొత్తగూడెంలో ఏర్పాటు చేయబడుతున్న కేంద్రం కెమికల్స్ ఫ్యాక్టరీలో స్థానిక కార్మికులను తీసుకొనక, ముద్రాసు రాష్ట్రంనుంచి దిగుమతి చేస్తున్నారని, ఇందువల్ల రాష్ట్రంలో నిరుద్యోగసమస్య ఎలా పరిష్కరించబడుతుందని ఆయన ప్రశ్నించాడు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏటేటా పారిశ్రామిక సంస్థల సంఖ్య పెరుగుతున్నా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కొంతమాత్రం నానాటికి దిగజారుతున్నదన్నాడు.

ఆంధ్ర పేపర్ మిల్లు, నిజాం షుగర్ ఫ్యాక్టరీలవంటి (పభుత్వ పరిశ్రమలవి స్వరణకు (పభుత్వం ఒకవైపు కృషిచేస్తూవుంటే, మరోవైపు వాటినుంచి వచ్చే లాభాలు ఏటేటా తగ్గిపోతున్నాయని చెప్పాడు.

విశాఖపట్టణంలో ప్లాస్టిక్ పరిశ్రమకడప జిల్లాలో కేబుల్ ఫ్యాక్టరీ మొదలైన వాటి ఏర్పాటుకు (పభుత్వం ఏమి చేసిందని ఆయన (పశ్నించారు.

శ్రీ పి. గున్నయ్య (కాం). శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో పేపరుమిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు

శ్రీ కె వి. నారాయణరెడ్డి (యం డి. యఫ్) రాష్ట్రాన్ని పారిశ్రామికం చేసే విషయంలో (పభుత్వం అలసత్వంవహరించరాదన్నాడు. చేరుపేట విమానాశ్రయాన్ని ఆధునికీకరణంచేయడానికి, ఆంధ్రలో 'మిగ్' విమానాల ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వంపై వొత్తిడి తేవాలన్నారు

శ్రీ పి నర్సిరెడ్డి (కాం): జిల్లాలలో లఘుపరిశ్రమల (పోత్సాహానికి పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు కావాలని సూచించారు.

భారత్‌లో యుద్ధనావల తయారీ సమస్య

విదేశాలలో సంప్రతింపులు జరుగుతున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

భారతదేశంలో యుద్ధనౌకలను విదేశీ సహాయంతో ఉత్పత్తి చేసే విషయం (పభుత్వం ఆలోచిస్తోందని, రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ వి రఘురామయ్య మేడు లోక్ సభలో చెప్పారు

భద్రదర్శన్ అడిగిన (పశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, ఆ విషయంలో రెండు మూడు దేశాలతో సంప్రతింపులు జరుగుతున్నాయన్నారు. ఆ దేశాల పేర్లను ఆయన వెల్లడించడానికి నిరాకరించారు.

ఇంతలో శ్రీ కె హనుమంతయ్య చేసిన కుంటి, ఆ సమాచారం చెల్లడించడం వాంఛనీయం కాదన్నాడు.

హెలికాప్టర్ ఉత్పత్తికై, రెండు (హెచ్ ఎం 3 లతో భారత (పభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఈ ఒప్పందం (పకారం, హెలికాప్టర్లన్నీ భాగాలనూ, భారతదేశంలో క్రమంగా ఉత్పత్తి చేస్తారన్నాయ. ఈ ఒప్పందం (పకారం హెలికాప్టర్ల, ఇంజన్ల తయారీ, రెండుసంవత్సరాలలో పూర్తవుతుందని ఆయన చెప్పారు.

(మిగతా రెవ కాలంలో)

సిరియా, ఇరాక్, ఐక్య ఆరబ్ రిపబ్లిక్‌ల సంప్రతింపులు

డమాస్కస్, మార్చి 18

సిరియా, ఇరాక్, ఐక్య అరబ్బు రిపబ్లిక్‌ల ఐక్యతకై (పయత్నాలలో తదుపరి చర్చల, ఈ మూడు దేశాల (పతినిధివర్గాలూ తిరిగి సమావేశమవుతారని, మూడు దేశాలూ కలిసి సమాఖ్యగా ఏర్పడడం గురించి మూడు (పతినిధివర్గాలూ వివరాలతో కూడిన (పతిపాదనలను చేస్తారనీ, సిరియా (పభుత్వం వెడ్డోక (పకటనలో తెలిపింది

సిరియా మంత్రివర్గ సమావేశం గత రాత్రి జరిగింది ఆ సమావేశానంతరం ఆ (పకటన వెలువడింది.

ఈ మూడు దేశాల సమైక్యతను గురించి గతవారం కైరోలో జరిగిన సమావేశంలో సిరియా (పతినిధివర్గ నాయకుడుగా పాల్గొన్న ఉపప్రధాని నిహోద్ అల్ కాకిమ్, మునుపటి ఈజిప్టు - సిరియా విలీనీకరణ అనుభవాలను, ఈ మంత్రివర్గ సమావేశంలో వివరించారని, అధికార (పకటన తెలిపింది. సిరియా, ఇరాక్, ఐక్యఅరబ్బు రిపబ్లిక్‌ల సమైక్యతను గట్టి పునాదులపై నిర్మించేందుకు, ఆ ఆనుభవాల పాఠాలను గ్రహించడం అవసరని (పకటన తెలియజేసింది.

గతవారం కైరోలో జరిగిన సమావేశంలో మూడు దేశాల సమైక్యతను గురించి ఒక అంగీకారానికి (పాథమిక ఏర్పడిందని ఇరాక్ విదేశాంగ మంత్రి తాలిబ్ హుస్సేన్ షాబ్ అన్నట్లు బాగ్దాద్ వార్త.

హైదరాబాద్, మార్చి 18

కౌశిపరిశ్రమలోనూ, చేనేత పరిశ్రమలోనూమరమగ్గాలస్థానంగురించిమాత్రమే కాకుండా, అందుకు సంబంధించిన అన్ని సమస్యలను మొత్తంగా పరిశీలించి తానని మరమగ్గాల విచారణ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆశోక్ మెహతా నేడిక్కడ వెల్లడించారు.

Swiss Watch Trading Co.,
(V.A) Jullundur City.

కాంగ్రెస్‌లో దొంగ సభ్యత్వం సమస్య

న్యూఢిల్లీ, మార్చి 18

కాంగ్రెస్ సంస్థలోని దొంగ సభ్యత్వాన్ని గురించి విచారించేటందుకు, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కాడోక (పత్యేక సంఘాన్ని నియమించారు.

ఈ కమిటీలో శ్రీయుతులు యం. యస్. ధేబర్, సాదిక్ అలీ ఖాన్, సి. సుబ్రహ్మణ్యంగార్ లున్నారు.

డాక్టరుగా తయారవండి

ఇంటివద్దవుండిపోస్టుద్వారా చదివి గవర్నమెంటు రిజిస్టర్డ్ కాలేజియొక్క డిప్లొమా సంపాదించండి. ఉచిత(ప్రాక్టికల్ కొరకు శుభోక్ (వాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE
(V A) JULLUNDUR CITY.

రు 6 లకే గడియారం

15 జూయల్స్ కిష్ట కాచ్, కంపెనీల గ్యారంటీతో వేలలు మా 6/ లకే వైస్ పిస్టల్ స్టీమువ్యాగా పొందగలరు.

పోస్టల్ ఛార్జీ రు 1-25 అదనం. మరా ఈ స్కీము మా జానీమూన్ సెంట్ వ్యాపారాభివృద్ధికోసము ఏర్పాటు చేయబడినది మీకు నచ్చనిపెడ్డల 15 రోజులలోపల తిరిగి పంపివేసినచో మీ డబ్బు వాపసు యివ్వబడును.

Swiss Watch Trading Co.,
(V.A) Jullundur City.

బర్కీ

కమ్మని రుచి
ధారాళమైన పొగ

(ప్రతిక్షిప్తి నికోటిను పెక్టైమీదవున్న నకరం మాత్రం.
ఆ (ప్రత్యేకమైన తయారీ రీతి కోసం ఓ వర్సు కాలపు కలిగిన్నవకాశమే కారణం.